सत्यमेव जयते

# ఆత్మ నిర్భర్ భారత్

## పార్ట్ 3 : వ్యవసాయం

15.05.2020



# రైతులకు సంబంధించిన నిన్నటి ప్రకటనలు

1. నాబార్డ్ ద్వారా రైతులకు 30 వేల కోట్ల అదనపు అత్యవసర వర్కింగ్ క్యాపిటల్

· గ్రామీణ సహకార బ్యాంకులు మరియు ఆర్.ఆర్.బి.ల పంట రుణ అవసరాలను తీర్చడానికి నాబార్డ్ ఇప్పటికే అందిస్తున్న 90 వేల రూపాయలకు పైగా 30 వేల కోట్ల రూపాయల రీఫైనాన్స్ మద్ధతును నాబార్డ్ విస్తరిస్తుంది.

· 3 కోట్ల చిన్న మరియు ఉపాంత రైతులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరుతుంది.

2. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద 2.5 కోట్ల మంది రైతులకు 2 లక్షల కోట్ల రూపాయల క్రెడిట్ బూస్ట్

· కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పి.ఎం – కిసాన్ లబ్ధిదారులకు రాయితీ క్రెడిట్ అందించడానికి ప్రత్యేక డ్రైవ్.

· మత్స్యకారులు మరియు పశుసంవర్ధక రైతులు కూడా ఈ డ్రైవ్ లో చేర్చబడతారు.

· ఇది 2.5 కోట్ల మంది రైతులకు 2 లక్షల కోట్ల రూపాయల అదనపు లిక్విడిటీని అందిస్తుంది.



# వ్యవసాయం : కోవిడ్ నేపథ్యంలో అదనపు చర్యలు

- రైతులకు సహాయపడే అనేక చర్యలు నిన్న వివరించబడ్డాయి
- గత 2 నెలల్లో తీసుకున్న అదనపు చర్యలు క్రింద వివరించబడ్డాయి
- లాక్ డౌన్ వ్యవధిలో కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) తో 74,300 కోట్ల రూపాయలకు పైగా కొనుగోళ్ళు చేయడం జరిగింది.
- ప్రధానమంత్రి కిసాన్ ఫండ్ కింద్ర 18,700 కోట్ల రూపాయల బదిలీ జరిగింది.
- పిఎం ఫసల్ బీమా యోజన రూ .6,400 కోట్లు చెల్లించారు



**పశు సంవర్ధక శాఖ : కోవిడ్  సమయం లో అదనపు చర్యలు :**

* లాక్ డౌన్ సమయం లో పాల డిమాండు 20-25% తగ్గింది .

* రోజుకు 360 లక్షల లీటర్లు  (ఎల్.ఎల్.పి.డి.)లకు గాను సహకార సంఘాలు 560 ఎల్.ఎల్.పి.డి.లు  సేకరించాయి

* మొత్తం 111 కోట్ల లీటర్లు అదనంగా సేకరించబడింది. ఇందుకు గాను 4100 కోట్ల రూపాయల చెల్లింపు చేయాలి

* 2020 - 21 సంవత్సరానికి డైరీ సహకార సంఘాలకు సంవత్సరానికి 2% చొప్పున వడ్డీ మాఫీ కల్పిస్తూ ఒక కొత్త పథకం

* సకాలం లో చెల్లింపు/వడ్డీ చెల్లించినవారికి సంవత్సరానికి అదనంగా 2% వడ్డీ మాఫీ

* ఈ పథకం 2 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఇందుకు 5000 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతాయి.



**మత్స్య రంగం : కోవిడ్ సందర్భంగా అదనపు చర్యలు**

**మత్స్య రంగంలో  కోవిడ్ కి సంబంధించిన నాలుగు చర్యలూ  అమలయ్యాయి**

మత్స్య సంతతి పిల్లల దిగుమతుల కోసం పారిశుద్ధ్య దిగుమతి అనుమతుల (ఎస్ఐపి) చెల్లుబాటు 3 నెలలు పొడిగించబడింది

వాటి దిగుమతిలో ఒక నెల వరకు జాప్యమైన అనుమతి

రద్దయిన సరకుకి క్వారంటైన్ గదులను తిరిగి బుక్ చేసుకోడానికి అదనపు చార్జీలు లేకుండానే అనుమతి

నిర్బంధ చర్యలకు సంబంధించి నిరభ్యంతర పత్రాన్ని పరిశీలించే గడువును 7 రోజుకు బదులు 3 రోజులుగా సడలింపు

**31.03.2020 కి గడువు తీరిపోతున్న 242 రొయ్యల హేచరీలు మరియు నౌప్లి పెంపకం హేచరీల రిజిస్ట్రేషన్ మరో మూడు నెలలు పొడిగింపు**

**సముద్రంలో చేపలు పట్టడం, చేపల పెంపకం ఆపరేషన్లలో కొన్ని సడలింపులు**





# వ్యవసాయం

सत्यमेव जयते
Goverment Of India



सत्यमेव जयते
Goverment Of India

# మౌలిక సదుపాయాల లాజిస్టిక్స్, సామర్థ్యం పెంపును బలోపేతం చేయడానికి చర్యలు

**రైతులకు ఫార్మ్ – గేట్ మౌలిక సదుపాయాల కోసం 1 లక్ష కోట్ల రూపాయల వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి**

- ఫార్మ్ గేట్ కు సంబంధించి తగినంత కోల్డ్ చైన్ మరియు పోస్ట్ హార్వెస్ట్ నిర్వహణ మౌలిక సదుపాయాలు లేకపోవడం విలువల గొలుసులో అంతరాలకు కారణం అవుతోంది.
- స్వల్పకాలిక పంట రుణాలపై దృష్టి కేంద్రీకరిస్తున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక వ్యవసాయ మౌలిక సదుపాయాల కోసం పెట్టుబడులు తరచుగా సరిపోవడం లేదు.
- 1000 కోట్ల రూపాయల ఫైనాన్సింగ్ సౌకర్యం – ఫార్మ్ గేట్ మరియు అగ్రిగేషన్ పాయింట్ల వద్ద వ్యవసాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి లక్ష కోట్లు ఇవ్వడం జరుగుతుంది. ( ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి సంస్థలు, వ్యవసాయ వ్యవస్థాపకులు, స్టార్టప్ లు మొదలైనవి)
- ఫార్మ్ – గేట్ మరియు అగ్రిగేషన్ పాయింట్, సరసమైన మరియు ఆర్థికంగా లాభదాయకమైన పోస్ట్ హార్వెస్ట్ నిర్వహణ మౌలిక సదుపాయల అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుంది.
- ఈ ఫండ్ వెంటనే సృష్టించబడుతుంది.



# సూక్ష్మ ఆహార సంస్థలకు (ఎం.ఎఫ్.ఈ.) క్రమబద్దీకరణకు 10000 కోట్ల రూపాయల పథకం.

* ప్రధానమంత్రి "స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు" ఆలోచనకు ఈ పథకం ప్రోత్సహిస్తుంది.

* ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. ప్రమాణాలు, బ్రాండ్స్ నిర్మాణం, మార్కెటింగ్ పొందడానికి అసంఘటిత ఎం.ఎఫ్.ఈ. యూనిట్లు సాంకేతికతను పెంపొందిచుకోవలసిన అవసరం ఉంది.

* పైన పేర్కొన్న లక్ష్యాలు సాధించడానికి గాను 2 లక్షల ఎం.ఎఫ్.ఈ. లకు సహకరించడానికి ఒక పథకం ప్రారంభిస్తారు

* ప్రస్తుతం ఉన్న సూక్ష్మ ఆహార సంస్థలు, రైతు ఉత్పత్తుల సంస్థలు, స్వయం సహాయ బృందాలు, సహకార సంస్థలకు మద్దతు ఇస్తారు

* క్లస్టర్ ఆధారిత విధానం (ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్ లో మామిడి, జమ్మూ కశ్మీర్ లో కేసర్, ఈశాన్య ప్రాంతం లో వెదురు రెమ్మలు, ఆంధ్ర ప్రదేశ్ లో మిర్చి, తమిళనాడు లో కర్రపెండలం మొదలైనవి)

* అంచనా ఉపయోగాలు: ఆరోగ్యం, భద్రతా ప్రమాణాలు మెరుగవుతాయి, చిల్లర మార్కెట్లు తో అనుసంధానం, ఆదాయం పెంపొందుతుంది.

* ఆరోగ్యం పై అవగాహన పెరగడంతో కొత్త ఎగుమతుల మార్కెట్లు చేరుకోడానికి కూడా ఇది సహాయపడుతుతుంది.



# ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్ వై) ద్వారా మత్స్యకారులకు రూ.20,000 కోట్లు

▪మత్స్య రంగం విలువ ఆధారిత చర్యలలో కీలకమైన లోపాల గుర్తింపు

▪సముద్రంలో చేపలు పట్టడం, అంతర్గతంగా మత్స్య సంపదను ఉత్పత్తి చేయడంలో సమగ్ర, సుస్థిరమైన, సమ్మిళిత అభివృద్ధికి  పీఎంఎంఎస్ వై  పథకం త్వరలో ప్రారంభం

▪మత్స్య రంగం అభివృద్ధి కార్యకలాపాలకు రూ.11,000 కోట్లు

▪ఫిషింగ్ హార్బర్లు, శీతల గిడ్డంగులు, మార్కెట్లు వంటి మౌలిక సదుపాయాలకు రూ. 9,000 కోట్లు

▪మత్స్య ఉత్పత్తుల పెంపకంలో ఆధునిక పద్ధతులు, అలంకార చేపలు, ప్రయోగశాలల నెట్ వర్క్ వంటి కార్యకలాపాలకు పెద్దపీట

▪చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు, పడవలకు బీమా సౌకర్యం, ఆర్థిక తోడ్పాటు

▪5 ఏళ్లలో అదనంగా 70 లక్షల టన్నుల చేపల ఉత్పత్తికి ఈ చర్యల వల్ల అవకాశం

▪55 లక్షల మందికి ఉపాధి; రెట్టింపు ఎగుమతులు సుమారు రూ.1 లక్ష కోట్లు

▪దీవులు, హిమాలయ ప్రాంత రాష్ట్రాలు, ఈశాన్య ప్రాంతాలు, ఆపేక్షిత జిల్లాలపై ప్రత్యేక దృష్టి



# జాతీయ పశు వ్యాధుల నియంత్రణ కార్యక్రమం

- నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఫర్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్.ఎం.డి) మరియు బ్రూసెల్లోని మొత్తం 13,343 కోట్లతో ప్రారంభించడం జరుగుతుంది.

- ఇది 100 సాతం పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలు మరియు పందుల (మొత్తం 53 కోట్ల పశువులు)  పాదం మరియు నోటి వ్యాధులు (ఎఫ్.ఎం.డి) మరియు బ్రూసెల్లోసిస్ కొరకు వ్యాక్సినేషన్ ను నిర్ధారిస్తుంది.

- ఈ రోజు వరకూ 1.5 కోట్ల ఆవులు మరియు గేదెలను ట్యాగ్ చేసి, టీకాలు వేయడం జరిగింది.



# పశుసంవర్ధక రంగం మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి - 15000 కోట్ల రూపాయలు

* దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ స్థాయిలో పాల ఉత్పత్తికి ఎక్కువ సామర్థ్యం ఉండడంతో ప్రైవేటు పెట్టుబడులకు ఎక్కువ అవకాశం

* డైరీ ప్రాసెసింగ్ లో ప్రైవేటు పెట్టుబడులకు మద్దతు లక్ష్యంగా అదనపు విలువ జోడింపు మరియు పశువుల మేతకు మౌలిక సదుపాయాల కల్పన

* 15000 కోట్ల రూపాయల తో పశుసంవర్ధక రంగం మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ఏర్పాటు

* ఉత్పత్తుల ఎగుమతులకు వీలుగా ప్లాంట్లు నెలకొల్పుకోడానికి ప్రోత్సాహకాలు.



# ఔషధ మొక్కలు మూలిక సాగుకు ప్రోత్సాహం: రూ.4000 కోట్లు

▪జాతీయ ఔషధ మొక్కల బోర్డు (ఎన్ఎంపిబి) 2.25 లక్షల హెక్టార్లలో ఔషధ మొక్కల పెంపకానికి తోడ్పాటు

▪రూ.4,000 కోట్లతో రాబోయే 2 ఏళ్లలో 10 లక్షల హెక్టార్లలో ఔషధ మొక్కల సాగు

▪రైతులకు రూ.5,000 కోట్ల ఆదాయం పెరిగే అవకాశం

▪ఔషధ మొక్కలకు ప్రాంతీయ మండీల తో అనుసంధానం

▪ఎన్ఎంపిబి కింద గంగా నది తీర ప్రాంతాలలో ఔషధ మొక్కల పెంపకం ద్వారా 800 హెక్టార్ల అభివృద్ధి



# తేనెటీగల పెంపకం కార్యక్రమాలు – 500 కోట్ల రూపాయలు

· తేనెటీగల పెంపకం గ్రామీణ ప్రాంతాలకు జీవనోపాధి సహాయక చర్య
· పరాగ సంపర్కం ద్వారా పంటల దిగుబడి మరియు నాణ్యతను పెంచుతుంది.
· తేనె, మైనం వంటి ఇతర తేనెటీగ ఉత్పత్తులను అందిస్తుంది.
ప్రభుత్వం దీని కోసం ఒక పథకాన్ని అమలు చేస్తుంది :
· సమగ్ర తేనెటీగల పెంపకం అభివృద్ధి కేంద్రాలకు సంబధించి మౌలిక సదుపాటాల అభివృద్ధి, సేకరణ, మార్కెటింగ్ మరియు నిల్వ కేంద్రాలు, పోస్ట్ హార్వెస్ట్ మరియు విలువ జతచేసే సౌకర్యాలు మొదలైనవి.
· ప్రమాణాల అమలు మరియు గుర్తించదగిన వ్యవస్థను అభివృద్ధి చేయడం
· మహిళల సహకారంతో సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం
· నాణ్యమైన సరకు మరియు తేనెటీగ పెంపకం దారుల అభివృద్ధి
2 లక్షల మంది తేనెటీగల పెంపకం దారుల ఆధాయాన్ని పెంచే దిశగా ఇది సహాయపడుతుంది. అంతే గాకుండా వినియోగ దారులకు నాణ్యమైన తేనె లభిస్తుంది.



# "టి.ఓ.పి."(టమాట, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు) నుండి అన్ని పండ్లు, కూరగాయలు (టోటల్ ) వరకు - 500 కోట్ల రూపాయలు

* సరఫరా చైన్లు దెబ్బతిన్నాయి, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకోలేక పోతున్నారు.

* పాడైపోయే పండ్లు, కూరగాయలను నిరాశా నిస్పృహలతో తక్కువ ధరకు తమ పొలాల వద్ద విక్రయించుకోవడాన్ని అరికట్టాలి

* ఆపరేషన్ గ్రీన్స్ పథకాన్ని టమాట, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ( టి.ఓ.పి.) నుండి అన్ని పండ్లు, కూరగాయలకు(టోటల్) విస్తరిస్తారు

## * పథకం వివరాలు ఇలా ఉన్నాయి:

  * మిగులు నుండి లోటు మార్కెట్లకు రవాణాపై 50% రాయితీ
  * శీతల గిడ్డంగులతో సహా గిడ్డంగులపై 50% రాయితీ

* ముందుగా 6 నెలలు - ఆ తరువాత పొడిగించి విస్తరిస్తారు

* అంచనా ఫలితాలు : రైతులకు ఉత్తమ ధరలు, వ్యర్థాల తగ్గింపు, వినియోగదారులకు తక్కువ ధరలలో ఉత్పత్తులు



Goverment Of India



# పాలన మరియు పరిపాలనా సంస్కరణలు

## రైతులకు  గిట్టుబాటు అయ్యేలా మేలయిన ధరలు  వచ్చేలా  నిత్యావసర వస్తువుల చట్ట సవరణ

▪తీవ్ర కరువు కాలంలో అమలులోకి వచ్చిన ఈసీ చట్టం,1955

▪ఆకర్షణీయ పెట్టుబడులు, వ్యవసాయ రంగంలో పోటీతత్వం ద్వారా రైతులకు మేలయిన గిట్టుబాటు ధరలు

▪తృణ ధాన్యాలు, వంట నూనెలు, నూనె గింజలు, పప్పు ధాన్యాలు, ఉల్లి, ఆలుగడ్డలు వంటి వ్యవసాయ ఉత్పత్తులపై నియంత్రణల ఎత్తివేత

▪జాతీయ విపత్తులు, కరువు సందర్భంలో ధరల ఒక్క సారిగా పెరగడం విషయంలో అప్రమత్తం; నిల్వల పరిమితి విధింపు

▪ఈ నిల్వల పరిమితి ఆహార పరిశ్రమలు, వ్యవస్థాపిత సామర్థ్యం ఆధారంగా ఎగుమతిదారుల విషయంలో వర్తించదు

▪నిత్యావసర చట్ట సవరణ చేయనున్న ప్రభుత్వం



## రైతులకు మార్కెంటిగ్ ఎంపికలు అందించడం కోసం వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు

· ఎ.పి.ఎం.సి.ల్లో లైసెన్స్ కలిగి ఉన్న వారికి మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులను అమ్మడానిక రైతులు కట్టుబడి ఉన్నారు.

· ఏ పారిశ్రామిక ఉత్పత్తి అమ్మకానికి అలాంటి పరిమితి లేదు.

· ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తి సాఫీ ప్రవాహం అంతరాలు ఏర్పడుతున్నాయి మరియు మార్కెట్, సరఫరా గొలుసు విషయంలో విభజన ఏర్పడుతోంది.

· రైతులకు తక్కువ ధర లభిస్తోంది.

## వారికి ఈ క్రిందివి అందిచడం కోసం కేంద్ర చట్టం రూపొందిస్తుంది.

· మంచి ధరలకు ఉత్పత్తులను విక్రయించేందుకు రైతుకు ఎంపిక చేసుకునే అవకాసం

· అవరోధాలు లేని అంతరాష్ట్ర వ్యాపారం

· వ్యవసాయ ఉత్పత్తుల ఈ – ట్రేడింగ్ కోసం ఫ్రేమ్ వర్క్.



# వ్యవసాయ ఉత్పత్తి ధర మరియు నాణ్యత హామీ

· పంట వేసే సమయంలో పంటల ధరలను అంచనా వేయడానికి రైతులకు అమలు చేయగల ప్రామాణిక విధానం లేదు.

· వ్యవసాయం రంగంలో కావలసిన అందిచేందుకు మరియు తెలుసుకోవడానికి ప్రైవేట్ రంగ పెట్టుబడులు అడ్డుపడుతూ వస్తున్నాయి.

· రైతులను ప్రాసెసర్స్, అగ్రిగేటర్స్, పెద్ద రిటైలర్స్, ఎగుమతి దారులతో నిమగ్నం చేయడానికి వీలుగా న్యాయమైన మరియు పారదర్శక పద్ధతిలో సౌకర్యవంతమైన చట్టం ఏర్పాటు.

· రైతులకు రిస్క్ తగ్గించడం, హామీ రాబడి మరియు నాణ్యతా ప్రమాణీకరణ ఫ్రేమ్ వర్క్ లో సమగ్ర అంతర్భాగంగా ఉంటాయి.



सत्यमेव जयते
Goverment Of India

# ధన్యవాదాలు